

కరాటే పోటీలలో ఆలనూరు విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విశాఖపట్నంలో జరుగుతున్న అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీలలో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ,సౌదీ అరేబియా, మలేషియా దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు శనివారం ఆయా విభాగాల్లో జరిగిన పోటీల్లో ఆలనూరు స్కూల్ విద్యార్థులు అండర్-13 విభాగం కటాస్ లో సాయి ప్రణీత్, షేక్ అర్సలన్ బంగారు పతకాలు, అండర్-12 విభాగంలో మహ్మద్ సాబేర్ పాషా, మహ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ లు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు కరాటే మాస్టర్లు రువాన్, ఎస్ కే డి ఎ అధ్యక్షుడు కే ఎల్ ఎం శాస్త్రీ, సెప్టీ, రవి, మిర్జా ఇబ్రహీం తదితరులు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ అభినందించారు.



గీత కార్మికులకు చేయూత కరువు

- అమలులోకి రాని నీర నిల్వలు
- సర్కార్ భూములు లేక నశించిపోతున్న ఈఈత, తాటి వనాలు
- వృత్తిదారులకు అందని ఆర్థిక సహాయం
- ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలి :నాగర్‌కర్నూల్ జిల్లా గీత కార్మిక సంఘం నాయకులు విజయగౌడ్

నవతెలంగాణ-మమబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో గీత కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయి. గతంలో ప్రభుత్వ భూములు, వాగులు వంకలు చెరువు గట్ల మీద తాటి, ఈత వనాలు పుష్కలంగా ఉండేవి. ఇప్పుడా పరిస్థితులు లేవు. ప్రభుత్వ భూములతో పాటు పొరంపోగు భూములన్నీ కబ్జాలకు గురై య్యాయి. ఈత, తాటి వనాలు నరికి సాగు భూములను చేశారు. ఊరికి దగ్గరగా ఉంటే రియల్ ఎస్టేట్‌గా మార్చినారు. ప్రయివేటు భూముల్లో ఉన్న ఈత వనాలు నరకడం వల్ల ఈత వనాలు నశించిపోతున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షల చెట్లు ఉండేవి. ఇప్పుడు చారగొండ, తర్నికల్, పంజుగుల, సిరసనగండ్ల, యాదిరెడ్డిపల్లి, ఎల్లికట్టె, ఆవంచ, సిరసనగండ్ల వంటి గ్రామాలలో ఈత , తాటి వనాలున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం ఐదు లక్షల ఈత , తాటి చెట్లు ఉన్నాయి. ఈ చెట్ల మీద ఆదారపడి జీవిస్తున్న కుటుంబాలు 36 వేల మంది ఉన్నాయి. గౌడ సంఘాలు, వృత్తి దారులు 22 వేల మంది ఉన్నారు. గతంలో ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో ఈత , తాటి వనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆధరణ లేకపోవడంతో కొంత మంది గీత కార్మికులు తమ సొంత పొలంలోనే ఈత, కర్జూర వనాలు పెంచుతున్నారు. బల్మూరు మండలం విప్పుకుంటు, కల్వకుర్తి మండలం తర్మికల్‌తో పాటు అనేక గ్రామాలలో ఈత కర్జూర వనాలు పెంచుతున్నారు. ఇప్పటికైనా గీత కార్మికులను కాపాడటానికి ఈత వనాలు పెంచాలని కార్మికులు కోరుతున్నారు.





మంత్రి మాట అమలు లేదు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గీత కార్మికుల కోసం స్టోరేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా నీరాను నిల్వ ఉంచడానికి మార్కెట్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పుడా ఊసే లేదు. ఇప్పటికైనా నీరా నిల్వ ఏర్పాటుకు కృషి చేయాలి.మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. లేనిచో గీత వృత్తి కనుమరుగు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

వృత్తిని కోల్పోయాం.

18 ఏండ్ల వయసు నుంచి గీత కార్మికులను దగ్గరుండి పరిశీలిస్తున్నాను.గతంలో కొంత ప్రయోజనాలు ఉండేవి. రాష్ట్రం వచ్చిన తర్వాత గీత కార్మికుల కోసం ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు చేయడం లేదు.

విజయ్‌గౌడ్, గీత కార్మిక నాయకుడు, నాగర్‌కర్నూల్

ఈ ప్రాంతంలో నాటు సారా అమ్ముకుంటూ... జీవనం సాగిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. అదే వృత్తిగా నమ్ముకొని జీవిస్తున్న వారిని గుర్తించి వారికి వివిధ రంగాలలో ఉపాధి పొందడానికి ఆర్థిక సహాయం అందజేశారు.అయితే వందల యేళ్లుగా గీత వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న వారిని మాత్రం పట్టించుకోవడం లేదు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఎక్సైజ్‌శాఖ మంత్రిగా ఉన్నా...ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. బతుకులను ఆగం చేసి వీధుల పాలు చేసిన కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాల వారు కోరుతున్నారు.



మేము ఏమి పాపం చేశాం

మేము ఏమి పాపం చేశాం. అందరికి అన్ని రకాల సహకారం చేస్తున్నారు. మాకు మాత్రం ఏ సహకారం లేదు. ముఖ్యంగా బ్యాంకు రుణంతో పాటు ప్రభత్తం గీత కార్మికుల కోసం ఈత వనాలు పెంచాలి.నీర తయారైన తర్వాత నిల్వ చేయడానికి ప్రభుత్వం స్టోరేజీలు ఏర్పాటు చేయాలి.

కృష్ణయ్య, గీత కార్మికుడు, నడిగడ్డ, తెలకపల్లి

జీబీపీఎల్ సీజన్ - 5 బ్రోచర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గోర్ బంజారా ప్రీమియర్ లీగ్ స్పోర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జీబీపీఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్లను హైదరాబాద్‌లోని డీఎస్ఎస్ భవన్ లో శనివారం రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నీ ఆర్గనైజర్లు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకొని ఎగోర్ బంజారా ప్రీమియర్ లీగ్ స్పోర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జీబీపీఎల్ సీజన్ - 5 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో జీబీపీఎల్ సీజన్-5 క్రికెట్ టోర్నీ ఈ నెల 13న ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తిగల జట్లు ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరారు. మిగతా వివరాల కోసం చరణ్ తేజ్ నాయక్ (8309628751), చత్రపతి (6301399507) నంబర్లను సంప్రదించాలని వారు కోరారు. కార్యక్రమంలో జీబీపీఎల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు రామావత్ రవిరాథోడ్, బావాజీ రంగనాయక్, బొట్టు వెంకట్నాయక్. కొర్ర వినేశ్ పాల్గొన్నారు.

నైపుణ్య ఆధారిత డ్రైవింగ్ ముఖ్యం : ఎస్పీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నైపుణ్యం ఆధారిత డ్రైవింగ్ చాలా ముఖ్యమని ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయము నందు వర్టికల్ లో భాగంగా డ్రైవర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ డ్రైవర్స్ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటేనే సమయానికి సురక్షితంగా వాహనాన్ని గమ్యం చేరుస్తారు. ఆహారపు అలవాట్లు కూడా మన మానసిక పరిస్థితిని ఇన్ బ్యాలెన్స్ చేస్తాయన్నారు. మద్యం మాంసాన్ని వదిలేసి శాకాహారం సంబంధించిన కూరగాయలు ఆకుకూరలు తినండి. ప్రతిరోజు క్రమం తప్పకుండా శారీరక మరియు మానసిక వ్యాయామం (యోగాతో మనస్సు మరియు నడక, శారీరక శ్రమతో శరీరాన్ని) చేస్తూ మనస్సుని శరీరాన్ని దృఢంగా ఏర్పరచుకున్నట్లయితే మీకే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీరాములు,డీఎస్పీ శ్రీనివాసులు, సురక్ష డాక్టర్ శ్రీకాంత్ , శ్రీనివాస్ కుమార్, హోంగార్డ్స్ ఆర్ఐ అప్పలనాయుడు, డ్రైవర్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులతో ప్రజలు మర్యాదగా నడుచుకోవాలి :ఎస్పీ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పోలీస్ స్టేషనుకు వచ్చే ప్రజలతో సిబ్బంది మర్యాదగా నడుచుకొని వారికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం ఆయన భూత్పూర్ సర్కిల్ నందు గల పోలీస్ స్టేషన్‌ను, భూత్పూర్, మూసాపేట్ అడ్డాకల్ సీసీ కుంట మరియు దేవరకద్ర పోలీస్ స్టేషన్లనుని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్.పి గారు ప్రతి పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది పరిచయం చేసుకొని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యకు న్యాయం చేయాలని అన్నారు, పోలీస్ స్టేషన్ లోని అన్ని రికార్డ్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఎస్పీ ఆఫీసుకు వచ్చి కలవమని చెప్పారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని నీట్ గా ఉంచుకోమని చెప్పారు,

అంబేద్కర్ ను అవమానించిన అమర ప్రసాద్ దేశద్రోహి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు జెట్టి ధర్మరాజు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంబేద్కర్ ను అవమానపరిచిన అమర ప్రసాద్ ను దేశద్రోహి ఎస్సీ, ఎస్టీ, అట్రాస్టీ కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం, కేవీపీఎస్ తెలంగాణ దండోరా .మాల మానాడు. మహిళా సంఘాలు దళిత సంఘాలు ఆధ్వర్యంలో నిరసన చేసి, అంబేద్కర్ కు పూలమాలవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కుల మహానేత రాజ్యాంగం పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆరో నేను బతికే ఉండుంటే అంబేద్కరును చంపేవాని ఒక అజ్ఞానైనా అమర ప్రసాద్ సోషల్ మీడియాలో చెప్పడం కోట్లాది దళిత బహుజనుల హిందువుల దేశ ప్రజలను అవమానించడమే కాక అఘోరపరిచి కించపరచడం గా మాట్లాడారని గుర్తుచేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ పురం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు తీవ్రంగా ఖండించారు.అమర్‌ప్రసాద్‌ను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు పీడీయాక్ట్ కింద దేశద్రోహులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ సంఘటన కులాలకు పార్టీలకు మతాలకు సంఘాలకు అతీతంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపి మహిళా సంఘం నాయకురాలు రేణుక లక్ష్మి, బాలమణి, ప్రభాకర్, బీసీ సంఘం నాయకుడు వెంకటయ్య ఎమ్మార్పీఎస్ నాగరాజు, మాల మహానాడు నాయకుడు ప్రభాకర్ ,హమలీ సంఘం నాయకులు రవి, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- ఆల్ మేవారాష్ట్ర అధ్యక్షుడు ఫారుఖ్ హుస్సేన్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



ఉద్యోగుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల నాయకులు ఆన్ డ్యూటీ సౌకర్యం పొంది, ప్రభుత్వానికి పాలాభిషేకాలు, బాణాసంచా పేల్చుతూ సమస్యలను పక్కదారి పట్టించడం మానుకోవాలని కోరారు.రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ప్రధాన సమస్యలు డీఏ, పీఆర్సీ ఏరియర్స్ నిలుపుదల, ఈ-కుబేర్ లో నిలిచిపోయిన జీపీఎఫ్, సరెండర్ లీవ్, నూతన పీఆర్సీ కమిషన్ నియాకంపై అసెంబ్లీ సమావేశాల్లో ఎంఐఎం పక్షనాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రస్తావించడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల ఆర్థిక సమస్యలను పరిష్కారించాలని ఆయన కోరారు. సమావేశంలోఅల్ మేవా రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ వహీద్ షా పాల్గొన్నారు.

ఘనంగా మొగిలి మైపాల్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- రాజాపూర్

రాజపూర్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ జెండా దగ్గర ఇబ్రహీంపల్లి డిప్యూటీ సర్పంచ్ జన్మదిన వేడుకలను టీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీసుశీల రమేష్ నాయక్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమగళ్ళ నర్సింలు, యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు, ఇబ్రహీంపల్లి యాదయ్య,జంగయ్య,ముస్తఫా, నవీన్ పాల్గొన్నారు.

గ్రీన్ హెల్త్ 108, అంబులెన్స్‌లో ఉద్యోగాలు

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ అత్యవసర 108 అంబులెన్స్ సర్వీస్ లలో ఉద్యోగ అవకాశాలు. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ అత్యవసర సేవల యందు పనిచేయుటకు ఈఎంటి మరియు పైలెట్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకున్నట్టు జిల్లా ఇంచార్జ్ ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు. అర్హతలు, ఈఎంటి పోస్టుకు, సైన్స్ గ్రూపులో డిగ్రీ,(డిప్లమో ఇన్ ఈఎంటీ, బీఎస్సీ (బి జెడ్ సి), బీఎస్సీ (నర్సింగ్), బీఫార్మసీ, డి ఫార్మసీ, జీఎన్ఎమ్), ఇతర ఫార్మా మెడికల్ కోర్సులు చేసిన వారు అర్హులు ఎంపికైన అభ్యర్థులు తెలంగాణలో ఎక్కడైనా, పనిచేయాల్సి ఉంటుందన్నారు. వయస్సు 30, సంవత్సరాల లోపు ఉండాలన్నారు.పైలట్ పోస్టులు (డ్రైవర్),పైలెట్ పోస్టులకు పదో తరగతి పాసై ఉండాలన్నారు. హెవీ లైసెన్స్ కలిగి ఉండి, బ్యాడ్జినెంబర్ ఉండాలి, ఎంపికైన అభ్యర్థులు తెలంగాణలో ఎక్కడైనా పని చేయాలి,ఈ ,ఆర్,ఓ,పోస్టుకు ఇంటర్ లేదా డిగ్రీ పాసై ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 14/0 2/ 2023, రోజున డిఎంహెచ్‌వో, కార్యాలయం పాలెం, నాగర్ కర్నూలు జిల్లా, యందు పూర్తి వివరాలకు నెంబర్లు, 9666036032, 9581517828 సంప్రదించాలని కోరారు.

దీన్ దయాళ్లను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి కార్యకర్త దీన్ దయాళ్లను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భారతీయ. జనతా పార్టీ మిడ్జిల్ మండల శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవవాద సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించిన మహనీయుడని కొనియాడారు.అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని తెలిపేవారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, మండల అధ్యక్షులు కావలి నరేందర్,నాయకులు రామకృష్ణ, నరేష్ చారి, ఆంజనేయులు, శ్రీనివాస్, రామాంజనేయులు, లింగం, సతీష్ గౌడ్ ,పాల్గొన్నారు.

వివాహాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రంలో బిమగాళ్ల జంగయ్య కూతురు పుష్ప వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువనేత లిచించోడ్ అభిమన్యు రెడ్డి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల్ అధ్యక్షులు హన్మగళ్ల నర్సింలు,డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, పార్టీ మండల్ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, విజయ్ కుమార్, అభిమన్యు యువసేన ఉప అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, నజీం బేగ్, పాలకొండ నవీన్, బాలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి గ్రామపంచాయతీకి చెందిన మహమ్మద్ రఫిక్ కూతురు సానాబేగం వివాహానికి రూ.10 వేల యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. కార్యక్రమంలో రాధా వెంకటరామిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, పిట్టల రాములు, పుట్ట కృష్ణ, ఖాజా, మల్లేష్, ఫయాజ్, లతీఫ్,నాయకులు, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో గుడ్ల నరసింహులు(23) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గుడ్ల బాలయ్య, పోలేపల్లి నర్సింలు, కావాలి రాజు, చంద్రయ్య నర్సింగరావు, సత్యం, మునీందర్, ప్రవీణ్, శ్రీశైలం, కిష్టయ్య, రమేష్, లక్ష్మయ్య, పార్టీ నాయకులు, తాండవాసులు ఉన్నారు.

లోక్‌అదాలతో 32 కేసులు పరిష్కరం..

నవతెలంగాణ - మిడ్జిల్

జడ్చర్ల జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నందు నిర్వహించిన జాతీయ లోక్ అదాలతో భాగంగా శనివారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 32 కేసులు పరిష్కరించినట్టు ఎస్సై రామ్‌లాల్ నాయక్ తెలిపారు. కక్షిదారులకు మరియు అర్జీదారుల మధ్య ఒప్పందం కుదురుకొని కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. మద్యం సేవిస్తూ వాహనాలు నడిపిస్తున్న వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో భాగంగా 36 కేసులలో ఫైన్ ఫైన్ వేశారని తెలిపారు. శని కావేశానికి గురై ఒకరిపై ఒకరు దాడి చేసుకోవద్దని ప్రజలకు సూచించారు.

జడ్చర్లలో నకిలీ మాయగాళ్లు

- వడ్లలో రాళ్ళు వేసి మాయచేస్తున్న కేటుగాళ్ళు
- ఎస్పీ టాస్కోర్స్‌తో కటకటాల పాలు

నవ తెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో వ్యాపార అభివృద్ధితో పాటు రోజురోజుకు నకిలీ మాయగాళ్ళు కూడా పెరిగి పోతున్నారు... ఇన్నాళ్ల నకిలీ టీ పొడి నకిలీ గరం మసాలా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ లనే చూసాం కానీ ఇప్పుడు కొత్తగా నకిలీ వడ్లను కూడా చూడాల్సిన పరిస్థితి నెలకొంది......వివరాల్లోకి వెళితే పట్టణంలోని నాగసాల ప్రధాన రహదారిపై ఉన్న సత్య సాయి రైస్ మిల్లులో గత కొన్ని రోజులుగా మిల్లు నిర్వాహకులు కూన వా బాలస్వామి కూన యాదయ్యలు గత కొద్ది రోజులుగా ఆంధ్ర నుంచి రాయలసీమ నుంచి వడ్లను కొనుగోలు చేసి తమ మిల్లులో ఎయిటీఎం సైజు కంకరణ మిక్స్ చేస్తూ వడ్ల లోడులను లిక్కర్ కంపెనీలకు అలాగే కొన్ని పెద్ద పెద్ద మిల్లులకు సరఫరా చేసి అక్కడి నుంచి తిరిగి ఎఫ్సిఐ గోదాములకు పంపించేస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల జిల్లా ఎస్పీ నరసింహ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ నకిలీ వడ్ల వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. దీంతో స్థానిక సీఐ రమేష్ బాబు ఎస్ఐలు లెనిన్ వెంకటేశ్వర్ల తో పాటు తహసీల్దార్ లక్ష్మీనారాయణ సివిల్ సప్లై అధికారి బాలరాజులు శుక్రవారం రాత్రి మిల్లులో తనిఖీలు చేయగా దాదాపు 120 బస్తాలు వడ్లు రాళ్ల నింపుగా మిగతా వడ్లను నింపడానికి సిద్ధంగా ఉంచారు. దీంతో అధికారులు రాత్రి మిల్లు సీజ్ చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం మిల్లు నిర్వాహకులైన బాలస్వామి యాదయ్యలను పిలిపించి విచారి ంచాయి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉంటే నిర్వాహకులలో ఒకరు కర్ణాటక కు చెందిన చిన్న అనే వ్యక్తి వడ్లను వేసుకున్నాడని తమకు సంమబందం లేదనగా, మరొకరు జేసిబీతో సంచులు నింపుతుంటే కంకర కలిసిందని పొంతనలేని సమాధానం చెప్పడం గమనార్హం. సిఐరమేష్‌బాబు మాట్లాడుతు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విచారించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.





విలేకరుల పై నోరూపారేసుకున్న నిందితుడు

సత్యసాయి మిల్లులో వడ్లలో రాళ్ల కలుపుతున్న సమాచారంతో కవరేజ్ చేసినందుకు వెళ్లిన విలేకరులపై మిల్లి నిర్వాహకుడు కూన యాదయ్య అనుచిత వ్యాఖ్యలు చేశారు. దురుసుగా ప్రవర్తించడంతో విలేకర్లు అతనిపై ఫిర్యాదు చేశారు.

గొల్లకురువల అభివృద్ధి బీఆర్ఎస్ లక్ష్యం : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గొల్ల కురువల అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడ పర్యాటక సాంస్కృతిక పురవస్తు యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్లోని రవీంద్ర భారతిలోనీ తన కార్యాలయంలో మహబూబ్‌నగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాన్ని నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఎంయూడీఏ డైరెక్టర్ సాయిల్ యాదవ్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం వైస్ చైర్మన్ బాలమణి యాదవ్, డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, రాజగోపాల్ యాదవ్, లక్ష్మణ్ కురువ, మహేశ్వర్ యాదవ్, కౌన్సిలర్ నరసింహ యాదవ్, హన్వాడ మండల రైతుబంధు అధ్యక్షులు రాజు యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ చెన్నయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలాజీ సింగ్ ఠాగూర్ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కల్వకుర్తి ప్రాంత తెలంగాణ ఉద్యమాల ముద్దుబిడ్డ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి బాలాజీ సింగ్ ఠాగూర్ జన్మదిన వేడుకలు కల్వకుర్తి ప్రాంతం నుంచి ప్రతి ఊర్లో,ప్రతి తండాలో,ప్రతి గూడెంలో నిర్వహించనున్నట్టు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. కల్వకుర్తిలో ప్రతి పేదవాడి గుండెచప్పుడు ఐ అన్నా అంటే నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే నాయకుడు మన ప్రియతమ నేత,ఉద్యమకారుడు నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ టాగూర్ బాలాజీ సింగ్ పుట్టినరోజు సందర్భంగా కడ్తాల్ నుంచి కల్వకుర్తి వరకు భారీ బైక్ ర్యాలీ చేయాలని కోరారు.

దాతలతోనే గ్రామాభివృద్ధి

- ప్రభుత్వం నుంచి చెల్లి గవ్వ రాలేదు.
- గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య.

నవతెలంగాణ- బాలానగర్





గ్రామాన్ని నాయనమ్మ రేణుకా దేవిపేరు మీద గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన దాత దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి. గ్రామంలో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజ్,వ్యక్తిగత మరుగుదొడ్లు, దేవాలయాలు ,ఫంక్షన్ హాల్. లాంటి సకల సదుపాయాలను గ్రామంలో చేసి ఆదర్శ వ్యక్తిగా నిలిచాడని ఆ గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య అన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లా డోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి చౌక్కంపేట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా నిలిచారని గ్రామ స్తులు తెలిపారు. గ్రామం చుట్టూ నలుమూలల సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ.వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు. భక్తుల దర్శనార్థం నూతనంగా శివాలయం మందిరం నిర్మించారు. పేద కుటుంబ వాళ్ల పెళ్లి పేరంటాలు చేసుకోవడానికి మినీ ఫంక్షన్ హాల్ నిర్మించి ఇచ్చారు.

అందరికీ ఆర్థిక సహాయం అందజేస్తున్న అభిమన్యు రెడ్డి.

రాజాపూర్ : బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఏ కులానికి చెందిన వారైనా ఆడ,మగ. మృతిచెందితే దహన సంస్కరణ కోసం ఐదు వేల రూపాయలను నగదు అందిస్తారు.పేద కుటుంబానికి చెందిన ఆడవారను పెండ్లిఖర్చుల కోసం పెండ్లి మండపంలో మహిళ తల్లిదండ్రులకు పదివేల రూపాయలను నగదు అందిస్తారు. కరోనా సమయంలో ప్రజలకు అందించడానికి ఆర్థిక సహాయాన్ని నిత్యవసర వస్తువులను అందించిన ఏకైక వ్యక్తి అభిమన్యు రెడ్డి. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో ముందుకు సాగుతున్న అభిమన్యు రెడ్డి సాగుతున్నామని గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య తెలిపారు.





కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గం

వనపర్తి : న్యాయస్థానాలలో కక్షిదారులు తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే రాజమార్గమే ఏర్పడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ హబీబ్ అహ్మద్ ఖాన్ అన్నారు. వనపర్తి జిల్లా న్యాయస్థానాల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ను పురస్కరించుకొని ఆయన ప్రసంగించారు. వనపర్తి న్యాయస్థానం పరిధిలో క్రిమినల్ కు సంబంధించిన 639 కేసులు, సివిల్ కేసులో రెండు, వాహనాలకు సంబంధించి ఆరు,, బ్యాంకు పులిటిగేషన్లు 15 తో కలిపి 662 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి, లోక్ అదాలత్ జిల్లా కార్యదర్శి వి రజిని, జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి, మోహన్ కుమార్, అనంతరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, శివన్న న్యాయవాదులు పాల్గొన్నారు.



ఆదానీ, అంబానీలకు దేశం తాకట్టు

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్

నవతెలంగాణ- వనపర్తి

ప్రధాని అంబానీలకు దేశాన్ని మోడీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ అన్నారు. సీఐటీయూ వనపర్తి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి భూపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హరించేస్తున్నారని పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ గా విభజించి వేతనాలు పెంచుకునే హక్కు సంఘాలు పెట్టుకునే హక్కు 8గంటల



పరిధినాన్ని 12 గంటలు పెంచుతూ యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్చడం జరిగిందని ఆదాని అంబానీలకు భారతదేశాన్ని అప్పచెబుతున్నారని వారు విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాలు జీవోను సవరించకుండా కార్మికులతో వ్యక్తి చాకిరి చేయించుకుంటున్నారని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పి ఎఫ్, ఈ ఎస్ ఐ, ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కనిపించకుండా గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారని, పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లాలో ఉన్న పరిశ్రమలలో కార్మికుల యొక్క స్థితిగతులను తెలుసుకునేందుకు ఫిబ్రవరి 12 నుండి మార్చి 1 వరకూ సరైనోడు నిర్వహించే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి రామయ్య కాలంలో కార్మికుల హక్కుల కోసం ఉద్యమించామని ఆయన గుర్తుచేశారు. రాబోయే కాలంలో కార్మికులు కార్మికుల హక్కుల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టఅంజనేయులు ఉపాధ్యక్షులు మహమూద్, బొబ్బిలి నిక్సన్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ శ్రీహరి గంధం మదన్ కోశాధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం

- మండల యూటీఎఫ్ మండల అధ్యక్షులు రియాజ్ అలీ

నవతెలంగాణ- ఆత్మకూరు



ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం. చేస్తామని మండల యూటీఎఫ్ మండల అధ్యక్షులు రియాజ్ అలీ అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం మండల యూటీఎఫ్ మండల అధ్యక్షులు రియాజ్ అలీ విలేకరులతో మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలపై నిరంతరం యుటిఎఫ్ పోరాడుతున్నదని పేర్కొన్నారు .ప్రశ్నించే గొంతుగా ఉపాధ్యాయుల ఏజెండగా పనిచేసే ఉపాధ్యాయ సంఘం టిఎస్ యుటిఎఫ్ గా పేర్కొన్నారు. గతంలో సిపిఎస్ రద్దు కొరకు, ప్రస్తుతం 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయుల కొరకు నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ యూటీఎఫ్ జండా నిలుస్తుందన్నారు.

ఎన్నికల హామీలు విస్మరించిన బీఆర్ఎస్

నవతెలంగాణ- వీపనగండ్ల

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ విస్మరించిందని నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఎల్లనేని సుధాకర్ రావు అన్నారు మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లనేని సుధాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిరుద్యోగ భృతి దళితులకు మూడెకరాల భూ పంపిణీ అమలు చేయకుండా విస్మరించిందని ఆరోపించారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాకేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, నాయకులు శివ యాదవ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు

విశ్వబ్రాహ్మణులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- విశ్వబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు రంగస్వామి

నవతెలంగాణ -వీపనగండ్ల

విశ్వబ్రాహ్మణులను బడ్జెట్లో నిధులు కేటాయించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని విశ్వబ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు రంగస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు విశ్వబ్రాహ్మణుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తామని చెప్పి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా విస్మరించడం దుర్మార్గమని చర్యని మండిపడ్డారు విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు

ఘనంగా మహా పడిపూజ

నవతెలంగాణ విపనగండ్ల

మండల కేంద్రంలో ముంత ఆంజనేయులు చెన్నమ్మ గృహంలో శనివారం శివ స్వాముల మహా పడిపూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు గురుస్వాములు వెంకటయ్య రాముడు ఆధ్వర్యంలో ముందు రుద్రాభిషేకం మెట్ల పూజలు పంచామృతాలతో అభిషేకాలు బి ల్వార్చన పూజలు ఘనంగా నిర్వహించారు మండలంలోని సుమారు 30 మంది శివ స్వాములు ఈ మహా పడిపూజకు హాజరయ్యారు కార్యక్రమంలో శివ స్వాములు, అశోక్, నాగార్జున ప్రహల్లాద రెడ్డి, స్వాములు చంటి ,స్వామి తదితరులు పాల్గొన్నారు

కొత్తకోటకు ఇండోర్ స్టేడియం కోసం మంత్రికి వినతి



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లో ఇండోర్ స్టేడియం ను మంజూరు చేయాలని క్రీడా శాఖ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ ను శనివారం హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్ లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అతి పెద్ద మున్సిపాలిటీ కొత్తకోట అని విద్య వ్యవస్థ ఎక్కువగా ఉందని మంత్రికి వివరించారు. క్రీడాకారులు కూడా ఎక్కువగా ఉన్నారని కొత్తకోటలో స్టేడియం లేక ప్రైవేట్ స్థలంలో క్రీడలు కొనసాగుతున్నాయని అందుకే కొత్తకోట మున్సిపాలిటీ లో ఇండోర్ స్టేడియం అవసరం ఉందని మంత్రికి తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ త్వరలోనే స్థల పరిశీలన చేసి మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు..

ఎమ్మెల్యేకు వాల్మీకీల కృతజ్ఞతలు



నవ తెలంగాణ - కొత్తకోట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో వాల్మీకిబోయల చిరకాల డిమాండ్ ఎస్టీ జాబితా బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన శుభ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం వాల్మీకి బోయలు శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టీ బిల్లుకు మద్దతుగా నిలిచి బిల్లు పాస్ చేయుటకు కృషి చేసిన ఎమ్మెల్యేను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కలిసిన నియోజకవర్గ వాల్మీకిబోయల ప్రజాప్రతినిధులు,నాయకులు ఎంపీపీ కొండలు, ఎంపీటీసీ గులాబీ గోవిందు,వేంకటరమణ, పోన్నకల్ కృష్ణ, సర్పంచులు శ్రీనివాసులు, చంద్రశేఖర్, కావలి రాజు,పంతులు సత్యన్న , బోగిని చంద్రశేఖర్, శ్రీనివాసులు, భాస్కర్ నాయుడు, నాయకులు నాగరాజు,దాసర్పల్లి రాజు,శాఖ పురం రాజు,రాచాల శ్రీనివాసులు, శివ, అంజన్న, సహదేవుడు, రామాంజనేయులు,రమేష్,.వడ్డేమాన్ మహేందర్, రాములు పాల్గొన్నారు.



పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా అది కేంద్రానికి అందలేదు అనడంతో మళ్ళీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయల న్యాయమైన కోరికను నెరవేర్చే దిశగా మరోమారు శుక్రవారం సీఎం కేసీఆర్ వాల్మీకి బోయలతో పాటు, దాని ఉప కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నట్లు వాల్మీకి నాయకులు తెలిపారు.దీనికి ఉద్యమపంథా ఎత్తుకున్న వాల్మీకి బోయలు సంతోషం వ్యక్తం చేస్తూ శనివారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కి పెబ్బేరు మండల వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు హరిశంకర్ నాయుడు, మునీశ్వర్ నాయుడు, బలరాం,వీరస్వామి, వెంకటయ్య, కుమారస్వామి నాయుడు, గోవర్ధన్, కృష్ణ, మూర్తి, తిరుపతి, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వల పై పిచికారి

నవతెలంగాణ పెబ్బేరు

దోమల నివారణ కోసం మురుగు కాలువలపై పిచికారి చేసినట్లు మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి తెలిపారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 4 వ,5 వ,6వ వార్డులలో దోమల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో వాటి అభివృద్ధి జరగకుండా యాంటీలార్వా ద్రావణాన్ని పిచికారీ చేసినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 5



వ వార్డ్ కౌన్సిలర్ గోపిబాబు,6 వ వార్డ్ కౌన్సిలర్ రామకృష్ణ,మేనేజర్ గణేష్ బాబు,శానిటరి , ఉమ మహేశ్వర్ రెడ్డి,కాలనీ పెద్దలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీనిధి'తో మహిళా అభివృద్ధి

- స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు
- బ్యాంకు నుంచి లక్ష రూపాయలు లోన్లు
- మహిళ స్వయం సహా ఎదగటానికి చేయూత..

నవతెలంగాణ- తాడూర్

తాడూర్ మండల మహిళా సమైక్య వివో సంఘాలు 27 మండలంలోని మొత్తం స్వయం సహాయక సంఘాలు 588 మొత్తం స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు 6,433 సభ్యులు ఉన్నారు. మహిళల అభివృద్ధి కోసం గత సంవత్సరం 2021 22 లో బ్యాంకు లోన్లు, 316 సంఘాలకు 1420 కోట్ల రూపాయలు బ్యాంకులిచ్చారు. అదేవిధంగా వరి కొనుగోలు చేయడం కోసం రెండు సెంటర్లు ఒక ఐతోల్ రెండు గోవిందా పెళ్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐతోలు సెంటర్లో 48,392 గన్ని బ్యాగులకు ఇచ్చారు. వరి క్వింటాలు 1935 6.80 వారిని కొనుగోలు చేశారు. అందుకుగాను రైతుల ఖాతాలో 39875008 రూపాయలు వేశారని రైతులు తెలిపారు. అదేవిధంగా గోవిందపల్లి సెంటర్లో గన్ని బ్యాగులు 15084 ఇవ్వడం జరిగింది. వరి క్వింటాలు 6033.60 కొనుగోలు చేసి 111 రైతుల ఖాతాలో12429216 అకౌంట్లో వేశారని గుర్తుచేశారు. ఈ విధంగా మహిళలచే వ్యాపారాలు చేయించి మహిళా సంఘాలు అభివృద్ధి చెందడంలో మహిళా మహిళా మండలి సమైక్య ఏపీఎం తిరుపతయ్య అన్నారు.



నాకెంతో సంతోషంగా ఉంది: విజయ, గ్రామస్తురాలు

తాడూరు మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా లక్ష రూపాయలు లోను తీసుకొని సొంతంగా లేడీస్ కార్నర్ ఏర్పాటు చేసుకున్నాను. నేను ఎవరి మీద ఆధారపడకుండా సొంతంగా 25 వేలు ప్రతి నెలకు సంపాదిస్తున్నాను.

నెలనెలకు బ్యాంకులో కట్టడం : లావణ్య, గ్రామస్తురాలు

మంజునాథ సంఘం సభ్యురాలిని. బ్యాంకు నుంచి లక్ష రూపాయలు లోను తీసుకున్న సొంత వ్యాపారం చికెన్ సెంటర్ తాడూరు మండల కేంద్రంలో పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాను. మొత్తం ఖర్చులు పోగా నెలకు 12 వేల రూపాయలు ఆదాయం వస్తుంది. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలు నెలకు 2500 అప్పు చెల్లించి 100 రూపాయలు పొదుపు చేసుకుంటున్నాం.

మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని మహిళాలు నిరూపించారు. ఎదుగుదల కుటుంబాలను ఉన్నత స్థితికి తీసుకువెళ్తావే మహిళా అక్షరజ్ఞాన అయ్యుంటే కుటుంబమంతా అక్షరాస్యత సాధిస్తుందని వారి నమ్మకం. అందుకే మహిళా అభివృద్ధి చెందితేనే కుటుంబంతోపాటు మండలం రాష్ట్రాలన్నీ అభివృద్ధి చెందుతాయి. మహిళ లేని రంగంలో లేనేలేదు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సహకారాలు అందిస్తున్నాయి

మహిళ స్వయం సహా ఎదగటానికి చేయూతనిస్తుంది. : తిరుపతయ్య



ఏపిఎం మహిళలను అభివృద్ధి పరచడానికి వారి కుటుంబానికి అండగా ఉంటుంది. మహిళ స్వయం సహా ఎదగటానికి చేయూతనిస్తుంది. గతంలో 60 సంవత్సరాలు పైబడిన వారిని సభ్యులుగా ఉన్న వారిని తొలగించారు.ప్రస్తుతం ఇప్పుడు 60 సంవత్సరాలు పైబడిన వారికి కూడా మహిళా సంఘం లో చేర్చుకోవచ్చని అవకాశముంది.



టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్ష కేంద్రాల తనిఖీ

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు ఫిబ్రవరి 11 న ప్రారంభమయ్యాయి ఈ పరీక్షలకు జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు జి ఎం ఎం మధుకర్ తనిఖీ చేశారు. ఈ పరీక్షలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలు రెండు పరీక్ష కేంద్రాలను ప్రారంభమై య్యాయని ఉదయం ఒక సెషన్ మధ్యాహ్నం ఇంకొక సెషన్ నిర్వహించారని తెలిపారు. ఒక కేంద్రంలో టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరీ కి సంబంధించిన దీ మరో కేంద్రంలో డ్రాయింగ్ అయ్యర్ అండ్ లోయర్ పరీక్షలు నిర్వహించామన్నారు. రెండు పరీక్ష కేంద్రాలలో ఒక కేంద్రంలో 225 మంది విద్యార్థులకు గాను 129 మంది హాజరయ్యారని 96 మంది విద్యార్థులు హాజరు కాలేదని మరో కేంద్రంలో 73 మంది విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 62 మంది విద్యార్థులు హాజరు కాలేదని ఆయన తెలిపారు ముఖ్య పరీక్ష నిర్వాహకులుగా డిపార్ట్మెంట్ అధికారులుగా సరస్వతి తారాబాయి ప్రసాద్ దక్షిణామూర్తి పాల్గొన్నారు

జాతీయ మహాసభలకు ప్రతినిధిగా అజయ్ ఎంపిక

నవతెలంగాణ- ఆత్మకూరు



ఈనెల 15 నుండి 18 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హౌరా పట్టణంలో జరుగనున్న అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ పదవ మహా సభలకు ప్రతినిధిగా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపినట్టు అజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి ఈ మహాసభలకు హాజరుకానున్నారని వ్యవసాయ కార్మికుల దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈ సభలో తీర్మానాలు పెట్టడంతో పాటు రానున్న కాలంలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై ఏ విధంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈనెల 17న హౌరా లోని భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటందన్నారు. ఈ మహా సభలకు డెలిగేటుగా ఎంపిక చేసినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

నేషనల్ లోక్ అదాలత్తో 245 కేసుల పరిష్కారం



నవతెలంగాణబి ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూరు జూనియర్ సివిల్ కోర్టు నందు శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 16 కేసులు రాజీమార్గంలో పరిష్కరించబడ్డాయి. 216 అడ్మిషన్ ఫీజు కింద కేసులు పరిష్కరించబడ్డాయి. అదే విధంగా ఎస్బిఐ 13 పీఎల్సీలు ద్వారా 245 కేసులను పరిష్కరించామని,అందుకుగాను 2,46,950/. సమకూరినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్. శిరీష, ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.నారాయణ గౌడ్, కార్యదర్శి డి .అశోక్ రావు, లోక అదాలత్ సభ్యులు వై. తిప్పారెడ్డి, జీకే రాములు, మరియు న్యాయవాదులు ముక్తేశ్వర్, కృష్ణ,అశోక్ కుమార్ గౌడ్, శంకర్ లింగం, అశోక్ గౌడ్, కోర్టు సూపర్డెంట్ అయ్యప్ప రెడ్డి, లోక్ అదాలత్ సిబ్బంది రూప, మరియు ఆత్మకూర్ ,మదనాపురం, కొత్తకోట కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు సిబ్బంది, వాదులు, ప్రతివాదులు, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పలువురు పరామర్శ

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ఇంద్ర నగర్ కు చెందిన వనపర్తి జిల్లా దళిత మోర్చా కార్యదర్శి బోరెల్లి రాము తల్లి బోరెల్లి కురుమక్క చనిపోయారు. ఈ సందర్భంగా దశదిన కర్మ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ యువ నాయకులు జలంధర్ రెడ్డి వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు కౌన్సిలర్ అశ్విని కుమార్, దండు రవి, జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బోరెల్లి రాము, గాలి పంపు శ్రీను, అజ్జపాగ లక్ష్మణ్ ,శివశంకర్, నాగేందర్ రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర 108 అంబులెన్స్ సర్వీస్‌లలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ -పెద్దమందడి



అత్యవసర 108 అంబులెన్స్ సర్వీస్ ను నిర్వహిస్తున్న గ్రీన్ హెల్త్ సర్వీసెస్ లో ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మహబుబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్), పైలట్(డ్రైవర్) పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు వారు తెలిపారు.ఈఎంటీ పోస్టుకు సైన్స్ గ్రూపులో డిగ్రీ డిప్లమా బిఎస్సి (బిజెడ్సి), బీఎస్సీ(నర్సింగ్), జిఎన్ఎమ్, బిఫార్మా, డిఫార్మా ఉన్నవారు అర్హులని తెలిపారు. వయసు 30 సంవత్సరాల లోపు ఉండాలని వారు అన్నారు. అలాగే పైలెట్ పోస్ట్ కు పదవ తరగతి పాస్ అయి ఉండి, వయసు 35 సంవత్సరాల లోపు ఉండాలని, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి బ్యాడ్జ్ ఉండాలని తెలిపారు. పనిచేయు ప్రదేశం తెలంగాణలో ఎక్కడైనా చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈఆర్ఓ పోస్ట్ కు ఇంటర్, డిగ్రీ కలిగివుండి కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. హైదరాబాద్ లో పనిచేయాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 14వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించే ఎంపికకు ఒరోజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని వారు తెలిపారు

కనిమెట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో శ్రీ రామాలయం దేవస్థానం నూతన ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వేద పండితుల చేత ధ్వజ స్తంభానికి పూజాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ,సర్పంచ్ రాణి పరమేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, ఆలయ పూజారి కాశీ నరేందర్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మయ్య చారి ,బాలయ్య , నాగేశ్వర్ రెడ్డి ,కృపాకర్ రెడ్డి, బాలరాజు, పరశురాములు (టైలర్), మంద కృష్ణకుమార్, రామచంద్ర యాదవ్, సంజీవ చారి ,వెంకట్ రాములు, మన్యంకొండ, మంద కురుమూర్తి, మంద చింటూ, మంద మల్లేష్, మంద సురేందర్ ,బందేన్న పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు గ్రామ ప్రజలు రామభక్తులు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం.,

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని అమర చింత పోయేదారిలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఎదురుగా గల కరెంటు స్తంభానికి తీగ చెట్టు స్తంభానికిమరియు తీగల కూడా పూర్తిగా అలముకున్నది.పచ్చి తీగలు అల్లుకోవడం వలన ప్రమాదం జరిగే అవకాశాలున్నట్లు ప్రజలు తెలియపరుస్తున్నారు. ఇది నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ- తిమ్మాజిపేట

ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఏఎస్‌ఐ శంకరయ్య విజ్ఞప్తి చేశారు. ఎస్పీ ఆదేశానుసారం స్థానిక ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని గొరిటలో శనివారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తులు రుణాలను తక్కువ వడ్డీ ఇస్తామని చెప్పి వాళ్ల లింకుల ను పంపిస్తారు ఆ లింకులను ఓపెన్ చేయొద్దు అన్నారు. ఆన్లైన్లో మీ డ బ్బు లు పోగొట్టుకుంటే 1930 నెంబర్ కు 24 గంటల్లోపు సమాచారం అంది ఇ వ్వాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫలానా బ్యాంకు నుంచి తమ అకౌంట్ గురించి సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని అన్నారు. ఇటీవల మండలంలోని పలు గ్రామాలలో సైబర్ నేరగాళ్ల బారిన పడిన బాధితుల వివరాలను వారికి ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలస్వామి, శరత్ గౌడ్, వంశీ ఉన్నారు.

13న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నవతెలంగాణ -తాడూర్

పేదలకు డబుల్‌బెడ్‌రూం నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్నవారికీ రూ. 3 లక్షలు ఇవ్వాలని కోరుతూ.. నెల 13న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొందల లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు, నిరంజన్, అంజి, బాలు తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు విడుదల చేయాలి

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని రాజాపూర్‌లో కింది కెనాల్ కాల్వకు పదిరోజుల క్రితం నుంచి సాగునీరు రాకపోవడంతో పూర్తిగా నీళ్లు ఎండిపోయాయి. గత కొన్ని రోజులుగా సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు అధికారులు ప్రజా ప్రతి నిధులు అటువైపే చూడలేదని రైతులు ఆరోపించారు. తక్షణమే అధికారు లు, ప్రజాప్రతినిధులు స్పందించి కాల్వకు నీరు వదలాలని రైతులు కోరారు.

శివ స్వాములకు పండ్లు, అన్నప్రసాద పంపిణీ



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డ్ బస్‌స్టాప్ ఎదురుగా శ్రీ లలితా సహస్ర నామ సేవా సమితి, కొల్లాపూర్ చౌరస్తాలోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్‌లో కుమారస్వామి చారిటబుల్ సేవాట్రస్ట్ ఆధ్వర్యం లో శనివారం శివస్వాములకు, అన్నప్రసాద, పండ్లు, ఫలహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లలిత సహస్రనామ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నవతెలంగాణ- వంగూరు

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయు స్వయంగా వీధులు నిర్వహించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ నిత్య జీవితంలో కూడా ఇలాంటి పాత్ర పోషించాలని ఉద్దేశం ఉందని వారు వ్యక్తం చేశారు. డీఈవోగా మమత, ఎంఈవోగా శిల్ప, స్పెషల్ ఆఫీసర్‌గా జయ, ప్రధానోపాధ్యాయులు మరిన్ని పాత్రలతో విద్యార్థులు ఉపాధ్యాయులయి పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నియామక పత్రాల అందజేత



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఏకగ్రీవంగానియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బాలపీరు, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యూనిస్‌ఖాన్‌లను నియామక పత్రాలు శనివా రం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, టీపీసీసీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్‌లకు అందజేశారు. అనంతరం వారు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు శాలువాతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎండీ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్, ముష్టిపల్లి సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పుట్టినరోజు వేడుకల్లో గోరిటి వెంకన్న

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రజల పొందిన జన హృదయ నేత అని ఆయన జీవితం ప్రజాసేవకే అంకితం చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్సీ గోరిటి వెంకన్న అన్నారు. శు క్రవారం రాత్రి హైదరాబాదులోని మినీ ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ పుట్టినరోజూ వేడుకలు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు , ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపు కున్నారు. అనంతరం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పలువురు నాయకులు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ నాగపూర్ విష్ణు, ఎంపీటీసీ రవికు మార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ దేవరపాగా బాలస్వామి, బీ.ఎస్.పి జిల్లా అధ్యక్షులు కుమార్ ,సర్పంచ్ లు పగడాల చిన్నయ్య ,సత్యం,నాగన్న, ఎంపీటీసీలు రవికుమార్, ఇంద్రకంటి వెంకటేష్, సీనియర్ నాయకుడు గోపాల్ రావు, యువ నాయకులు లిబాలింగ చారి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాసేవే లక్ష్యంగా డీఎల్ఆర్ ట్రస్ట్

నవతెలంగాణ- కోడేరు

ప్రజాసేవే లక్ష్యంగా డీఎల్ ఆర్ ట్రస్టు పనిచేస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సేవా దృక్పథంతో మండలానికి మంజూరు చేయించిన అంబులెన్స్ సర్వీసింగ్ టైం పూర్తికావడంతో డీఎల్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు దూ రెడ్డి రఘువర్ధన్‌రెడ్డి తనసొంత ఖర్చులతో సర్వీసింగ్ ఖర్చులు భరిస్తున్నా రన్నా రు. పిలిస్తే పలికే నాయకుడు దూ రెడ్డి రఘువరన్ రెడ్డి అని బీఆర్ఎస్ కార్య కర్తలు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం మం త్రాలమ్మ వద్ద ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజాకార్యక్రమంలో భాగంగా శనివారం డీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు డీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాప కులు దూ రెడ్డి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జనంపల్లి సర్పంచ్ కవితకురుమయ్య, తీగలపల్లి సర్పంచ్ శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, పవన్ రెడ్డి, సురేష్ శెట్టి, యాపచెట్టులాలు, మిద్దె రాజు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీలో కార్మికుల అవస్థలు



- **రిటైర్మెంట్ బెనిఫిట్స్ నోచుకోని దుస్థితి**

నవతెలంగాణ -అచ్చంపేట

ప్రజా రవాణా సంస్థ తెలంగాణ ఆర్టీసీ సంస్థలో కార్మికులు సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ డిపోలలో కార్మిక సంఘాలను ప్రభుత్వ రద్దు చేయ డంతో కార్మికుల సమస్యలపైన అడిగేవారు దిక్కులేకుండా పోయారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల నిరసనలు, పోరాట కృషి మరువలేనిది. కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నా రు. 2013కు సంబంధించిన బాండ్‌డబ్బులు ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇప్ప టికి ఇవ్వలేదు. ప్రతి నాలుగేళ్లకోసారి పే స్కేలు పెంచాలి. కానీ 2017లో, 2021లో పే స్కేలు పెంచలేదు. దీంతో కార్మికులు నష్టపోతున్నారు. తొమ్మిదో ఏళ్లుగా డీఏ ఏరియల్ ఇవ్వడం లేదు. అదేవిధంగా (పీఎఫ్) పావిడెడ్ ఫండ్, (సీసీఎస్) కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్మికులకు సంబంధించిన వందలకోట్ల డబ్బులు ప్రభుత్వం ఇతర పనులకు వాడుకుంది. 2019 నుంచి రిటైర్మెంట్ అయి న కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కోసం కొందరు కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 3500 మంది కార్మికులు పని చేస్తున్నారు. గతంలో 450కిలో మీటర్లు డ్యూటీ చేస్తే.. మరుసటి రోజూ స్పెషల్ ఆఫ్ ఇచ్చేవారు. ప్రస్తు తం ఈ విధానాన్ని ప్రభుత్వ రద్దు చేయడంతో కార్మికులు పనిభారంతో ఇబ్బం దులు పడుతున్నారు. ఆర్టీసీ డిపోలలో కార్మిక సంఘాలను రద్దుచేసింది. వాటి స్థానంలో మేనేజ్‌మెంట్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించి ప్రతి డిపోకు ముగ్గురు సభ్యులను నియమించింది. వెల్ఫేర్ బోర్డు సభ్యులు పూర్తిగా మేనేజ్ మెం ట్‌కు తొత్తుగా మారుతున్నారు. కార్మిక సమస్యలను విస్మరిస్తున్నారు. పట్టిం చుకోవడం లేదు. ప్రైవేట్ బస్సుల అద్దెల కారణంగా ఆర్టీసీకి నష్టం జరుగుతుంది. రాష్ట్ర బడ్జెట్లో రెండు శాతం నిధులు కేటాయించి నూతన బస్సులు కొనుగోలు కేటా యించాలని కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్న ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. మహిళా కండక్టర్లు రాత్రి 8:30గంటలకు విధులు బంద్ చేసుకో వాలని సీఎం కేసీ ఆర్‌కు ప్రకటించిన డిపోలలో అమలు కావడం లేదు. ఆర్టీసీ కార్మికులకు ప్రభు త్వం బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మేనేజ్‌మెంట్ వెల్ఫేర్ బోర్డును రద్దుచేసి, కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

తొమ్మిదిసంవత్సరాల బకాయిలు చెల్లించాలి

కార్మికుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లిం చాలి. పని భారం తగ్గించాలి.ప్రభుత్వమే బస్సులు కొను గోలు చేయాలి. ప్రైవేట్ బస్సులను రద్దు చేయాలి.



- రీజినల్ ఉపాధ్యక్షుడు, ఎస్ వెంకటయ్య

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- **ఎంపీపీ కొమ్ము మధు**
- **విద్యుత్ సమస్యలపై నిలదీసిన ప్రజా ప్రతినిధులు**

నవతెలంగాణ- తెలకపల్లి

అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుం డా సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండలంలోని మండల సమావేశంలో ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం17 అంశాలపై సమీక్ష నిర్వహించగా విద్యుత్ సమస్యలపై విద్యుత్ తదితర అధికారుల తీరుపై ప్రజా ప్రతినిధులు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని రైతులకు విద్యుత్ సరఫరా అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి ఇదేమిటని, మీరు ఏం చేస్తున్నారని విద్యుత్ అధికారిని ప్రశ్నించారు. రైతులు మద్దతు ధర లేక లేరుకుంటున్న సమయంలో విద్యుత్‌కోత తోడవడంతో ప్రస్తుతం వేసుకున్న వేరుశనగలాంటి పంటలకు నీరు అందడం లేదని దాంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కొందరు అధికారులు సమయానికి లేకపోవడం సమ యపాలన పాటించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజా ప్రతినిధులు అధ్యక్షుల దృష్టికి తీసుకొచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని సభాధ్యక్షులు హామీ ఇచ్చారు. గ్రామాల్లో వేస్తున్న సీసీ



రోడ్లకు బిల్లులు రాకపోవడంతో సీసీ రోడ్లు వేయాలంటే వెనకంజ వేయాల్సి వస్తుందని ఎంపీటీసీ విజయలక్ష్మి అన్నారు. సంబంధిత ఏఈ స్పందించకపోవడం తో ఇలాంటి సంఘటన జరుగుతున్నాయని వెంటనే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమానికి తాసిల్దార్ రాకపోవడంతో ప్రజాప్రతినిధులు నిరసనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధుతోపాటు జెడ్పీటీసీ సుమిత్ర జిల్లా గ్రం థాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, డీఎల్‌పీవో రామ్మోహన్రావు, ఎంపీ డీవో చెన్నమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పుల్లగిరి కొండ మరో తిరుపతి దేవస్థానంగా విరజిల్లుతుంది

- **పాడిపంటలతో గిరిజనులు అభివృద్ధి చెందాలి**
- **విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే**

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పుల్లగిరి కొండలో గుహలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దినదిన అభివృద్ధి చెంది మరో తిరుపతి దేవస్థానంగా విరాజిల్లుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పుల్లగిరి సమీపంలో బోరుగడ్డ తాండ కొండ గుహ లో వెలసిన వెంకటేశ్వర స్వామి ఉత్సవాలలో శనివారం ఎమ్మెల్యే పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.. మారుమూల ప్రాంతంలో కొండ పైన మునులు తపస్సు చేసిన ప్రాంతమని అందుకే వెంకటేశ్వర స్వామి కొండ గుహలో కొలువై ఉన్నాడని అన్నారు. వందల సంవత్సరాలుగా స్వామివారు పూజలు అందుకుంటూనే ఉన్నప్ప టికీ విస్తృతంగా ప్రచారం లేకపోవడంతో పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియలేదని గిరిజనులు మాత్రం తమ ఇష్టదైవంగా కొలుచుకోవడం సంతోషంగా ఉంద న్నారు. స్వామివారి కొలువైన కొండకు కనుచూపుమేరలో ఈశాన్యం ఉండటంవల్ల గిరిజనులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని ఆకాంక్షించారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి కొండ పైకి వెళ్లేందుకు రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి పూజార్లు పూర్ణకుంభంలో ఘన ఆశావతం పలికారు. కొండపై మూ



డవరోజు విగ్రహ ప్రతిష్టాపన యజ్ఞోమాలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ సర్పంచుల సం ఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ సర్పంచ్ లు హర్య నాయక్ రవి నాయక్ ఎంఎ టీసీ లాలూ నాయక్ మార్కెట్ డైరెక్టర్ హుసేని మాజీ అధ్యక్షుడు స్వామి ఎంఎ టీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్ మార్కెట్ చైర్మన్ కిరణ్ కుమార్ స్థానిక నాయకులు లోకేష్ రమేష్ లక్ష్మణ్ నాయక్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గంతోనే కేసుల పరిష్కారం

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు**
- **జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన**

నవతెలంగాణ -కందనూలు

చాలాకాలంగా పరిష్కారం కాని కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల సమ్మతితో కక్షిదారులు రాజీ అయ్యారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి. రాజేష్ బాబు అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట కోర్టుల్లో 6 బెంచీలు ఏర్పాటుచేసి మొత్తం 1869 కేసులు పరిష్కరించి, 61లక్షల 567 రూపా యలను కక్షిదారులకు అందించి, కేసులను రాజీమార్గంలో పరిష్కారమైనట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి రాజేష్ బాబు వెల్లడించారు. జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి కొల్లాపూర్, అచ్చంపేట కోర్టుల్లో 6 బెంచీలు ఏర్పాటు చేసి1817 క్రిమినల్ కేసుల పరిష్కా రంతోపాటు 33 లక్షల 73 వేల 970 రూపాయలను కక్షిదా రులకు అందజేయడం జరిగింది. 41 బ్యాంకు కేసులు పరిష్కరించి 27లక్షల 26 వేల 597 రూ పాయలను కక్షిదారులకు ఇప్పించడం జరిగిం దన్నారు. 11 సివిల్ కేసులను పరిష్కరిం చిన ట్లు జిల్లా ప్రధాన జడ్జి రాజేష్ బాబు వివ రించా రు. అంతకుముందు జిల్లా కోర్టులో జరిగిన జాతీ య లోక్ అదాలత్ ప్రారంభ సమా వేశంలో జిల్లా జడ్జి రాజేష్ బాబు మాట్లాడుతూ.. జిల్లాలో చాలా కాలంగా పరిష్కారం కాకుండా 7390 కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి వల్ల ఇరువర్గా లకు ఆర్థికంగా మానసికంగా ఎంతో నష్టం కలు గుతుందన్నారు. న్యాయ సహాయం.. అవసరమైన పేదవారికి సత్వర న్యాయ పరి ష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో 1987లో లోక్ అదాలత్ న్యాయ వ్యవస్థను నెల కొల్పిందన్నారు. కోర్టుల్లో కేసులు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉండిపోవడం, న్యాయం పొందడంలో జాప్యం జరుగుతున్న కారణంగా సత్వర న్యాయ పరిష్కారా నికి ఈ లోక్ అదాలత్ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చైర్మన్లుగా వ్యవహరిస్తారన్నారు.

న్యాయ సహాయం అవసరమైన పేదవా రికి ఆయా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా సత్వర న్యాయం అందించడం లోక్‌అదాలత్ ప్రధాన ధ్యేయమని జిల్లా జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి సబిత, జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వరూప, జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, బార్ జర్నల్ సెక్రెటరీ పర్వత్ రెడ్డి, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, న్యాయవాదులు, కక్షి దారులు, పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షలు

- **డీఈవో గోవిందరాజులు**



నవతెలంగాణ- కందనూలు

జిల్లాకేంద్రంలో శనివారం డ్రాయింగ్, టైలరింగ్, టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల ప్రారంభంతోపాటు నవోదయ పాఠశాలకు సంబంధించిన తొమ్మిదో తరగతిలో ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఈవో గోవిందరాజులు తెలిపారు. జిల్లా కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన డ్రాయింగ్, టైలరింగ్, టెక్నికల్ కోర్స్ హయ్యర్, లోయర్ మొదటిరోజు పరీక్షలకు 671 మంది అభ్యర్థులకుగాను 355మంది అభ్యర్థులు హాజరయ్యారని, 316 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నవోదయ తొమ్మిదోతరగతి ప్రవేశ పరీక్షకు జిల్లాకేంద్రంలో 7పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వ హించినట్లు తెలిపారు. 1812మంది విద్యార్థులకుగాను 1083మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరు కాగా 729మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన పరీక్ష కేంద్రాలను డీఈవో గోవిందరాజులు, పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, ఇతర అధికారులు తదితరులు తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన టెక్నికల్‌కోర్స్, నవోదయ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఈవో తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ -బల్మూరు

మండలానికి చెందిన మొల్గర చిన్న తిరుపతయ్య (55) అనే రైతు శనివారం విద్యుత్‌షాక్ గురై మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. కు టుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మృతుడువ్యవసాయ పొలంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు ఉదయం 12గంటల సమయంలో నీళ్లు పెడు తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. పంటకు నీళ్ల పెడుతున్న సమయంలో పైపులైన్లు మారుస్తుండగా చేలో వంగి ఉన్న విద్యుత్ వైర్లకు స్ప్రింక్లర్ పైపులు తగలడంతో విద్యుత్‌షాక్ గురై అక్కడికక్కడే మృతి చెంది నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తర లించినట్లు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మమ్మ ఉన్నారు.

ప్రకటనలకే పరిమితమైన మైనార్టీ సంక్షేమం

- **కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట**
- **కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హబీబ్**



వతెలంగాణ -కంద నూలు

సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా మైనార్టీలకు రిజర్వే షన్లను అమలు చేయడం లేదని మైనార్టీలపై చిన్నచూపు చూస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతోపాటు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పా టుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తొమ్మిది సంవత్స రాల పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని, నాలుగు శాతం ఉన్న రిజర్వేషన్ 12శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి మూడు శాతానికి కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ సంక్షేమానికి షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప మైనా ర్టీల సంక్షేమానికి ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. మైనార్టీల సంక్షేమా నికి ఐదుఎకరాల వ్యవసాయ భూమి పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని నిలదీశారు. స్వయం ఉపాధి నిధులను మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. మైనార్టీ బంధును ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి రూ. 20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం తథ్య మని వచ్చిన వెంటనే 12శాతం రిజర్వేషన్లతోపాటు గతంలో ప్రవేశపె ట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని మైనార్టీ నాయకులను కోరారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్, నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా యూసుఫ్, కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా బాలపీర్‌తో అబుబకర్‌లను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం ఏర్పాటుకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో మినీ స్టేడియం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కి శనివారం బీఆర్ఎస్ నాయకులు చంద్రశే ఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. మండలంలో ఎన్నో ఏండ్ల నుంచి మినీ స్టేడియం లేక యువకులు ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. గత నా యకుల పాలనలో మెయిన్‌రోడ్డుపై వరినాట్లు వేసేవారని మీరు వచ్చాకే మె యిన్‌రోడ్డు వేశారని, అలాగే కోటి రూపాయలతో మండల కేంద్రంలో సీసీ రోడ్లు వేశారని మీరే మండల అభివృద్ధి ప్రదాత అని వారు ఎమ్మెల్యేని కొని యాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో మినీస్టేడి యం ఏర్పాటుకు రూ. 50లక్షలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలో మంజూరు అనుమతులు వస్తాయని ఈ సందర్భంగా తెలిపారు.

15 నుంచి మార్చి 2 వరకు ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ పరీక్షలు

నవతలంగాణ - ధరూర్

జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకోసం ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2 వరకు జరగనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎం. హృదయ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ కళాశాల నుంచి ప్రా క్టికల్స్ హాల్ టికెట్స్ పొందాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటలకు, 2 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్స్ గా పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. ద్వితీయసంవత్సరం ప్రైవేట్, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అందరూ పరీక్షలు హాజరుకావాలని కోరారు.

వడ్డెర సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

వడ్డెర సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న నాయకులను ముందస్తుగా పేట పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు దత్తు మాట్లాడుతూ వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో సంవత్సరాలుగా నిరసనలు నిరాహార దీక్షలు చేపట్టగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు పైబడినను వడ్డెర జాతి బతుకులు దిన దినంగా మారుతున్నాయన్నారు. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజల బ్రతుకులు మారుతాయని భావిస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. అర్హులైన వడ్డెర కులస్తులకు రూ.5వేలు పింఛన్ మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి రెండు వేల కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, వడ్డెర కులానికి బండలగుట్టలు క్వారీలపై పూర్తి హక్కు కల్పించాలని కోరారు. వడ్డెర కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల ఎక్స్గ్రేసియా ప్రభుత్వం చెల్లించాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో ప్రధాన కార్యదర్శి వేముల గంగాధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, సలహాదారులు వల్లపు లక్ష్మయ్య, వడ్డే చిన్న భీమయ్య, వెంకట్రాములు, మాసనమ్మ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఇథనాల్ కంపెనినీ రద్దు చేయాలని పాదయాత్ర

- ప్రొఫెసర్ అరగోపాల్



నవతెలంగాణ -మరికల్

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని పాదయాత్ర ప్రారంభించిన ప్రొఫెసర్ అరగోపాల్ అన్నారు. శనివారం మండలంలోని చిత్తనూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఇథనాల్ కంపెనీ నుంచి వచ్చే నష్టాలు గురించి ప్రజలకు తెలియజేశారు. రద్దు చేయాలని, ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని, నినాదాలు చేస్తూ పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. చిత్తనూరు గ్రామం ఉదయం 10 గంటల నుంచి దమగ్నాపూర్, మార్కాపూర్, కుమ్మరిలింగంపల్లి, రాంపూర్, లంకాల, గ్రామాల వీధుల గుండా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీకి మద్దతు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాయ వేదిక జిల్లా కన్వీనర్ వెంకట్రాములు, సుదర్శన్, కేవీపీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డి చంద్రశేఖర్, జీఎస్టీయూ జిల్లా కార్యదర్శి యాదగిరి, ఆల్ ఇండియా కన్వీనర్ బండారిలక్ష్మయ్య, చిత్తనూర్ మండలి మురళి, రామచం ద్రయ్య, మణి వర్ధన్రెడ్డి, లింగయ్య, దేవేందర్రెడ్డి, రైతు సంఘాల నాయకు లు, వివిధ గ్రామాల మహిళలు, రైతులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి



నవ తెలంగాణ- కందనూలు

కార్మికులకు కనీస వేతన జీవోలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో కాల పరిమితి దాటిన జీవోలు అనేకం ఉన్న వాటిని సవరించడంలో వాటిని రీ షెడ్యూల్ చేయడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీవోలు అమలు చేయకుండా చాలీచాలని వేతనాలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 22 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక క్లస్టర్ ప్రాంతాలలో యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ కార్మికులను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తుందని ఆయన అన్నారు. మరోకవైపు వలస 1979 లో వచ్చిన వలస కార్మికుల చట్టం ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు పారిశ్రామిక ప్రాంత కార్మికులకు అదే విధంగా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమంలో కాల పరిమితి దాటిన జీవోలను వెంటనే సవరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్దం పర్వతాలు, డి ఈశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, మల్లేశ్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిక్క వీరేశ్వర స్వామి రథోత్సవం

నవతెలంగాణ - అయిజ

పట్టణ పరిధిలో తిక్కవీరేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి వంటి కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారి ఉత్సవవిగ్రహానికి పెద్దఎత్తున పూజలు చేశారు. ఎటువంటి గొడవలు జరగకుండా ఎస్ ఐ నరేష్ కుమార్, పోలీస్ బృందం పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి స్వాగతం పలికిన భక్తులు



తిమ్మాజిపేట : యాదాద్రి నుంచి బయల్దేరి వచ్చిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలకు భక్తులు బ్రహ్మరథం పట్టారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారి వ్రతానికి ఘన స్వాగతం పలికి భక్తి పారవశ్యమ్తో పులకించిపోయారు. ఈ నెల 12న జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంజీఆర్ ట్రస్ట్ సామూహిక వివాహల నిర్వహిస్తున్నారు. సామూహిక వివాహాల ముందు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను నాగర్కర్నూల్ సామూహిక వివాహ కల్యాణ మండపానికి తీసుకువచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం జిల్లా ముఖద్వారం మరికల్ గ్రామానికి చేరుకోగానే ఆయా గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు భక్తులు ప్రజాప్రతినిధులు నాయకులు మరికల్కు తరలివచ్చారు.రథోత్సవంలో ఉన్న స్వామివారి ఉత్సవ విగ్రహాలకు మ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు భక్తులు పూజలు నిర్వహించారు.శోభాయాత్రలో అప్పాజీపల్లికి ఇప్పలపల్లి, చెందిన చిన్నారులు వేసిన కోలాటం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి దయాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, రైతు సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

లోకదాలత్ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవచ్చు

- జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత

అలంపూర్: న్యాయస్థానాలు నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా వివాదా లను పరిష్కరిం చుకోవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత అన్నారు. శనివారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్ ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసులను సత్వరమే పరిష్కరించి బాధితుల మధ్య రాజీ కుదిర్చేందుకు కోర్టులు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నాయని, లోక్ అదాలత్ ద్వారా బాధితుల పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా 93 వివాదాలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. బాధితుల పరస్పర రాజీ వల్ల 24 కేసులు పరిష్కారం అయ్యాయని, అపరాధ రుసుము ద్వారా 67 కేసులు, రెండు సివిల్ వివాదాలు పరిష్కారమ య్యావని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా అపరదరసము 1 లక్ష 52 వేల ఒక వంద రూపాయలు వచ్చాయని లోక్ అదాలత్ ఇంచార్జి సాయి తేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపీ కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్రెడ్డిని గెలిపించుకుందాం



నారాయణపేట టౌన్లో..



కందనూలులో..

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించుకుందామని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు కే శివరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.. మార్చి 13న జరగబోయే మహబూబ్నగర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న పాపన్న గారి మాణిక్రెడ్డి గెలుపుకోసం మనమందరం కృషి చేద్దామని అన్నారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం పేదప్రజల విద్యారంగా అభివృద్ధికోసం శాసనమండలిలో తన వాణిని బలంగా వినిపించే నాయకుడుగా మాణిక్ రెడ్డి ఉంటారని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయ ఉద్యమంలో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి అంచలంచలుగా ఎదిగాడన్నారు. గత ఉపాధ్యాయ ఎన్నికలలో పోరాడి రెండో స్థానంలో నిలిచారని ఆనాటి నుంచి నేటివరకు ఉపాధ్యాయ సమస్యలపై వివిధ పోరాటాలు ముందుండి చేశారని అన్నారు. అధికార పత్రిక వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులుగా పనిచేస్తున్న పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. పండిత పీఈటీలకు ప్రమోషన్లు ఇచ్చి ఆ సమస్యను త్వరితగతిన ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయులకు తమ సొంత జిల్లాలకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో సీపీఎస్ విధానం రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలుపరిచి ఉపాధ్యాయ కుటుంబాలకు సామాజిక భద్రతను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా కార్యదర్శులు రాజేష్, గోవింద్, ఎస్. రవికుమార్, వెంకట్ నాయక్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: మార్చి 13న జరుగబోవు మహబుబ్నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యుటీఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్హాలులో జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న టీఎస్, యూటీఎఫ్ పక్షాన పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాయిస్ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులు పి.మాణిక్రెడ్డి ఎన్నికలో పోటీ చేస్తున్నారని, ఉపాధ్యాయుల సంక్షేమంకోసం నిరంతరం పాటుపడుతున్నారని విద్యావ్యవస్థపై సంపూర్ణ అవగాహన కలిగిన మాణిక్రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికైతే విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం మరింత కృషిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం. శ్రీధర్శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రమాదేవి, కో-శాధికారి జె.బాల్రాజు, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, పి.రామేశ్వరయ్య, ఆర్.రాంచంద్రు, ఆర్.లలితాబాయి, ఆర్.లక్ష్మణ్, ఎం శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.నెహ్రూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాల ప్రజా పోరాటాలు నిర్వహించాలి

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ



నవ తెలంగాణ -ఊట్కూర్

భారతదేశంలో మారుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విశాల ప్రజా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శి బి రాము అన్నారు. శనివారం మండల పరిధిలోనిబిజ్వర్లోని శ్రామిక భవన్లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ మండల మహాసభ నిర్వహించారు. సుత్తి కొడవలి, ఎర్రజెండాను డివిజన్ కార్యదర్శి సలీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నప్ప, వెంకటరెడ్డి, ఈశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తగా పార్టీ రాష్ట్ర నాయకులు, ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శి బి రాము, హాజరై మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తమ జీవితం తమ కోసమే కాకుండా ప్రజలకోసం అత్యున్నత వరకు పోరాట సిద్ధాంతం కోసం ఆదర్శంగా తీసుకొని వారి పోరాట సిద్ధాంతాన్ని ముందుకు నడవాలన్నారు. 1925లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ అనేక కుట్ర కేసుల్ని నిర్బంధాలని అణిచివేతలను నిషేధాలను ఎదుర్కొంటూ ముందుకు పోతుందన్నారు. కార్మిక కర్షక పోరాటాల నిలబడి ఆంగ్లేయుల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్మిస్తూ వస్తున్నది ఆంగ్లయ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జమీందారు జాగ్రత్తలు వ్యతిరేకంగా ఎన్నో విరోచిత బలమైన కార్మికుల నిర్మించి భారత కార్మిక వర్గాన్ని పోరాటం చేరిందన్నారు. సంస్థానాల్లో జమీందారీ వ్యతిరేక పోరాటాలను నిర్మించింది విద్యార్థి యువజన మహిళారంగ పోరాటం నిర్మించి అంటరాని తనానికి వ్యతిరేకంగా అణిచివేతలకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్మించి విజయాలను సాధించిందన్నారు. దళిత పేద వర్గాల తరఫున ఎన్నో స్థానిక పోరాటాలు నిర్వహించి ప్రజల్లో భాగస్వామ్యమై చైతన్యవంతంగా ఉద్యమాన్ని నిర్మిస్తూ వస్తున్నది. నేడు దేశంలో అమలవుతున్న పెట్టుబడిదారీ విధానాలతో సంక్షోభాలు తీవ్రమైతున్న తరుణంలో కార్మిక రైతాంగ ఉద్యమాలు ఒకవైపు వారి డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా నిరంకుశంగా అణిచివేస్తున్నది. విద్య వైద్యం ఉపాధి ప్రజల కనీస అవసరాలు తీరడం లేదన్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు దాసోహమై వారి లాభాలే వారి అభివృద్ధి దేశ అభివృద్ధిని కీర్తిస్తూ ఉందన్నారు. మోడీ అప్రజాస్వామిక, నిరంకుశ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, విశాల ఐక్య పోరాటాలను ప్రజాస్వామ్య హక్కులపరిరక్షణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభలను డివిజన్ కార్యదర్శి సలీమ్ ప్రారంభో ఉపన్యాసం చేశారు ఈ కార్యక్రమంలో, డివిజన్ నాయకులు కాలేశ్వర్, బోయిన్పల్లి రాము సిద్ధు, గోవర్ధన్ రెడ్డి, పొర్ల నరసింహ, సర్పంచులు జీ. సావిత్రమ్మ, కృష్ణయ్య, ,అంజప్ప, కనక రాయుడు నరసింహ, లక్ష్మణ్ బాలకిషన్ గౌడ్ , తిరుపతి మండల నాయకులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఊట్కూర్ మండల కార్యదర్శిగా పి. రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా ఈశ్వర్తో పాటు 17మంది కమిటీ సభ్యులుగా ఎన్నికైయ్యారు. ఈ సభలో పెద్దపోర్ల, నిడుగుర్తిఆవుసలోనిపల్లి, పులిమామిడి, పెద్దజట్రం కొత్తపల్లి వివిధగ్రామాల ప్రజాపంథాపార్టీ నాయకులు, భవన నిర్మాణ, బీడీ కార్మిక, విద్యార్థి, యువజన, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం వర్కర్స్ నూతన కమిటీ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా పద్మమ్మ వహించగా ముఖ్య వక్తగా తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతూ జీవో నంబర్ 8 విడుదల చేసిందని ఇది ప్రభుత్వానికి కనువిప్పు కలగడానికి మధ్యాహ్న భోజన కార్మికుల పోరాట ఫలితమే అని అన్నారు. గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతూ జీవ జారీ చేసిందని అన్నారు. కార్మికులు మండల డివిజన్ జిల్లా రాష్ట్ర స్థాయిలో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టారని దాన్ని ఫలితమే జీతాలు పెరిగాయన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం 60శాతం రాష్ట్రప్రభుత్వం 40 శాతం నిధులను కేటాయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటాను పెంచి రూ.3 వేల జీవో నంబర్ 8 విడుదల చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం పెంచి సర్క్యులర్ జారీ చేయాల్సిన అవసరం ఉన్నదని వెంటనే కేంద్ర ప్రభుత్వం మరో శాతం పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మధ్యాహ్న భోజన పథకానికి 1200 కోట్లు తగ్గించడం దారుణమన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు పద్మమ్మ, ఉపాధ్యక్షులు తిమ్మమ్మ, ప్రధాన కార్యదర్శి డి. నరసింహ, సహాయ కార్యదర్శి భాగ్యమ్మ, కో-శాధికారి నారాయణ తో పాటు 13 మందితో కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏ. నరసింహ, జిల్లా నాయకులు డి. నరసింహ, వర్కర్స్ ఆశమ్మ, లక్ష్మీదేవి, గంగమ్మ ,లక్ష్మి, అనసూయ, బాబు, గోవిందమ్మతో పాటు 50 మంది వర్కర్లు పాల్గొన్నారు.

ఇరువురి గొడవలో వ్యక్తి మృతి

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్



నారాయణపేట పట్టణంలోని బాహర్పేట వీధిలో శనివారం 11 గంటల సమయంలో ఇరువురి గొడవలలో పల్లెగేరి కిష్టప్ప అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. సంద్రుక మల్లేష్ తన ఇంటి పక్కన ఉన్న కొల్లూరు గోపాల్ బేస్మెంట్లో బరంతి నింపు తుండగా పక్కింటి పల్లెగేరి వెంకట్రాములు వారి కుటుంబ సభ్యులు కలిసి గొడవ పడుతుండగా గొడవను ఆపడానికి వెళ్లిన పి. కిష్టప్పను పి. వెంకట్రాము లు కుటుంబ సభ్యులు కొట్టడంతో కిష్టప్ప అక్కడి కక్కడే స్పృహ తప్పి పడిపోయాడని వెంటనే కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే కిష్టప్ప మృతిచెందాడని వైద్యులు నిర్ధారించినట్లు కుటుం బసభ్యులు తెలిపినట్లు పేట ఎస్సై సురేష్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

అమ్మ వారిని దర్శించుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్


నవతెలంగాణ- గట్టు



మండలం పరిధిలోని ఇందువాసిలో జాతర సందర్భంగా అమ్మ వారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ దర్శిం చుకున్నారు. అనంతరం గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. ఉలి గెప్ప ఇంటిలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మేకల నరేష్, చిన్న ఉలిగెప్ప, బోర్సు వీరన్న నాయుడు, బల్లనరసప్ప, బల్లతిరుమలేశ్, కన్వీనర్ బుచ్చిబాబు, లవన్నప్రేమ్ రాజ్, విష్ణు, రంగస్వామి గోపాల్, ఆశన్న, భూపతి నాయుడు, దొడ్డన్న పాల్గొన్నారు.

పుడ్చిన శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం

నవ తెలంగాణ -గట్టు



మండల పరిధిలోని బలిగెర గ్రామానికి చెందిన డ్రైవర్స్ సునంద్ (35) గతమూడురోజుల క్రితం సాయంత్రం ఏడుగంట లకు ఇంటి నుంచి బయటికి వెళ్లి వస్తానని భార్య సంగీతకు చెప్పి బైకుపై వెళ్లాడు. రాత్రివరకు ఇంటికి రానందున ఎప్పుడులాగానే జీప్డ్రైవింగ్కి వెళ్లి ఉంటాడని అనుకున్నారు. రోడ్డుపై నుంచి వెళ్తున్న బుజ్జి అనే వ్యక్తి చూసి రాజు అనే వ్యక్తికి ఫోన్ చేసి సునందు బాసు వాళ్లమోటర్ దగ్గర కింద పడి చనిపోయాడని ఫోన్చేసి తెలియజేశారు. అప్పుడు కుటుంబ సభ్యులు వచ్చి చూసి ముక్కులో నుంచి చెవిలో నుంచి రక్తం కార్చున్నదని ఇట్టి ప్రమాదం రాత్రి సమయంలో సంభవించింది. ఆచార సంప్రదాయ ప్రకారం అంతక్రియలు పూర్తి చేశారు. శనివారం తండ్రి ఫిర్యాదుదారుడు ఉషనయ్యగాల ఫ్రాన్సిస్, తన కుమారుడు సునందురోడ్డు ప్రమాదంలో చనియాడో ఏ విధంగా చని పోయాడో తమకు తెలియడం లేదని, పోలీస్స్టేషన్కి దరఖాస్తు ఇవ్వగా కేసున మోదు చేయ డమైనది. ఇట్టి ఇన్వెస్టిగేషన్లో భాగంగా విషయాన్ని తాసిల్దార్ రవికుమార్, గద్వాల హాస్పిటల్ సూపర్డెంట్ తెలియపరచి తాసిల్దార్ సమక్షంలో బలిగేరా గ్రామానికి వెళ్లి పూడ్చిన శవాన్ని బయటికి తీసి శవ పంచనామ పోస్టమార్టం చేసి పూడ్చి వేసినట్లు ఎస్సైపవన్కుమార్ తెలియజేశారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సర్వలో..



అయిజలో..

నవతెలంగాణ- సర్వ

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించినందుకు సీఎం కేసీఆర్కు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ.. రాజకీయంగా, ఆర్థిక సామాజిక పరంగా అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడిన వాల్మీకి బోయ కులస్తులను బీసీల జాబితా నుంచి ఎస్టీల జాబితాలోకి చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక వాల్మీకి సంఘం నాయకులు న్యాయ పోరాటానికి స్పందించి నిర్ణయం తీసుకోవడం పట్ల వాల్మీకి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల వాల్మీకి నాయ కులు మండలంలోని వాల్మీకి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో వాల్మీకి సంఘం మండల నాయకులు ఎం లక్ష్మణ్, మండల చిన్నయ్య, గడ్డం నరసింహ, సుధీర్, అయ్యన్న, ఉమాపతి, ఆయా గ్రామాల వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

అయిజ : పట్టణంలోని వాల్మీకి దేవాలయ ప్రాంగణంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి వాల్మీకి సంఘం నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ సంఘం సీనియర్ నాయకులు రాందాస్ మాట్లాడుతూ.. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని దశాబ్దాల కాలంగా పోరాటం చేస్తున్న వాల్మీకి బోయల కష్టాలను గుర్తించిన సీఎం ఎస్టీ జాబితాలో చేరుస్తూ తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదం తెలుపడం హర్షణీయమని అన్నారు. ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేస్తూ బిల్లును కేంద్రానికి మరోసారి పంప నట్లు కేసీఆర్ వెల్లడించడం సంతోషకరమన్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ అన్ని రంగాలు వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చేస్తున్న కృషి ఫలించిందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వాల్మీకి సోదరులు సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బట్టల తిమ్మప్ప, గోవిందు, శ్రీనివాసులు, టప్ప తిమ్మప్ప, రవి, తిరుమలేష్, బుడ్డల తిమ్మప్ప, శేఖర్, దాసరి తిమ్మప్ప, వాగుగడ్డ శ్రీను పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

నవతెలంగాణ- అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు కార్య నిర్వాహణాధికారి పురేందర్ కుమార్ సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట సీఐ సూర్య నాయక్, ఎస్సై మహేందర్ తదితరులు ఉన్నారు.



వ్యక్తి మిస్సింగ్ కేసునమోదు: ఎస్సై

నవతలంగాణ -ధరూర్

గద్వాల గ్రామీణ పోలీస్ స్టేషన్లో శనివారం మిస్సింగ్ కేసు నమోదైన ట్లు ఎస్సై బి.ఆనంద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు... ఉండవెల్లి మండలం, బొంకూరు గ్రామానికి చెందిన ఖాసీం(34) ఈ నెల 7న ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయాడు. తిరిగి రాకపోవడంతో ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శనివారం గద్వాల గ్రామీణ పోలీస్స్టేషన్లో కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా కనబడితే తమకు 87126 70296 సమాచారం అందించాలని ఎస్సై ఆనంద్ తెలిపారు.

ఆంజనేయస్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

ధరూర్ : మండలం పరిధిలోని అల్లపాడు లోని జాతర సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి ఆంజనేయ స్వామిఆయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ రెడ్డి, ఎంపీపీ నజూమన్నీసా బేగం జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ వీరన్న గౌడ్, సర్పంచ్ వీరన్న గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.